

# నూజివీడు సీడ్స్ తో అధిక దిగుబడి

- మేలైన రకం నూజివీడు ' అర్మిత '..
- సీనియర్ ఆర్.ఎం.శ్రీకాంత్ రెడ్డి..




భారీ వర్షాల్లో కూడా రైతులకి అధిగా దిగుబడినిచ్చే మేలైన పత్తి వంగడం నూజివీడు సీడ్స్ వారి అర్మిత పత్తి వంగడం అని సీనియర్ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం బోరజ్ మండలం పిప్పర్వాడ గ్రామ రైతు కుంట నాగిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధులు అర్మిత అనే రకం పత్తి పంటపై రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ..నూజివీడు కంపెనీ అర్మిత పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని,తక్కువ పంట కాలంలో గులాబి రంగు పురుగు ఉధృతి నుండి తప్పించుకుని,తొందరగా పత్తి కోతకు వచ్చి రెండో పంటకు ఉంటుందన్నారు.పంటలకు అధిక దిగుబడి నిచ్చే నూజివీడు సీడ్స్ వారి విన్నర్,విన్నర్ గోల్డ్,ఐశ్వర్య విత్తనాలు ఆదిలాబాద్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయన్నారు.ఇందులో ఏ ఎస్ ఎం జై కుమార్, కంపెనీ ప్రతినిధులు అంకత్వార్ మహేందర్,వివేక్,ఎస్ మహేందర్,కరీం,రైతులు కుంట ఉషారెడ్డి,తాటి సందీప్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

# ఆదిలాబాద్ జిల్లాకు వరుస అవార్డులు

- జాతీయ స్థాయిలో నీతి ఆయోగ్ అవార్డ్
- కలెక్టర్ రాజర్షి షా కృషితో పురస్కారాలు
- వరుస అవార్డులతో దూసుకెళ్తున్న జిల్లా
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లావాసులు





శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

ఆదిలాబాద్ జిల్లా మరోసారి జాతీయ స్థాయిలో సత్తా చాటింది.నీతి ఆయోగ్ కార్యక్రమాల అమలులో జిల్లాకు పురస్కారాలు లభించాయి.కలెక్టర్ రాజర్షి షా కృషి ఫలితంగా ఆదిలాబాద్ జిల్లాకు మరో జాతీయ స్థాయి అవార్డు దక్కింది.ఇదివరకు ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన' పేరిట ఉత్తమ ఆకాంక్షిత మండలంగా నార్నూర్ కు జాతీయ స్థాయి పురస్కారం దక్కింది.కాగా తాజాగా జిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది పలు అంశాల్లో పురస్కారాలు సాధించింది.ఇందులో 'యూ జ్ కేస్ చాలెంజ్-నీటి ఫర్ స్టేట్స్' కార్యక్రమం కింద విద్య, సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం-పోషణ విభాగాల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.ఇంప్రూవ్ సాఫ్ట్ స్కిల్స్ ఆమాంగ్ స్టూడెంట్స్ అనే యూజ్ కేస్ ఎడ్యుకేషన్ థీమ్ కింద జాతీయ విజేతగా నిలిచి రూ.2 లక్షల బహుమతి సాధించింది.ఈ అవార్డు ద్వారా నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కింద అమలు చేసిన 'ఇంగ్లిష్ ఫౌండేషన్ లెర్నింగ్ ప్రోగ్రాం'కు కూడా ప్రత్యేక గుర్తింపు లభిం చింది.విద్య,సామాజిక అభివృద్ధి,ఆరోగ్యం,పోషణ విభాగాల్లో ఆప్రిషియేషన్ అవార్డులు దక్కాయి.ఈ అవార్డులతో జిల్లా మరోసారి విద్యారంగం,

సామాజిక మార్పులో దేశంలోని ఇతర ఆశాజనక బ్లాక్ కు మార్గదర్శకంగా నిలిచింది.వరుస అవార్డులు జిల్లాకు దక్కడంలో కలెక్టర్ కృషిని జిల్లా వాసులు అందరూ అభినందిస్తున్నారు.




# ఆడే సకారాం ఫౌండేషన్ సేవలు భేష్

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం






శెనార్తి మీడియా, ఆదిలాబాద్:

ఆడే సకారాం ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు.ఆడే సకారాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొందిడి గ్రామంలో ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు రూ.4లక్షలతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు.కాగా ఈ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ క్రాంతి కుమార్,ఆడే సతీష్ నాయక్ గతంలో గ్రామంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేశారన్నారు.అదేవిధంగా శ్రీకృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ క్రాంతి కుమార్ తరచూ వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు సేవలందించడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడే శీల,డాక్టర్ రజిత,ఆడే పరశురాం నాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# కుచులాపూర్‌లో బతుకమ్మ నిమజ్జనం

మండలంలోని కుచులపూర్ గ్రామంలో గురువారం రాత్రి బతుకమ్మ నిమజ్జల వేడుకలను ఘనంగా నిర్వహించారు.. మహిళలు బతుకమ్మలను వివిధ రంగుల పూలతో పేర్చి గౌరమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు... గ్రామంలో పలు వీధుల గుండా బతుకమ్మలతో శోభాయాత్ర నిర్వహించి సమీప వాగులో బతుకమ్మ లను నిమజ్జనం చేశారు.

శెనార్తి మీడియా, తలమడుగు:

